www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా...

గురువారం 21 - 8 - 2025 సంపుటి : 1 సంచిక : 45 పేజీలు : 12 వెల : 5/- తెలంగాణ/ఆంధ్రప్రదేశ్



V3 NEWS

డా॥ కాచం సత్యనారాయణ
CMD

## మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం



గత పదేళ్ల కాలంలో ఆనాటి పాలకులు మాటలకే పరిమితం
రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే వివిధ దశల్లో 2 లక్షల ఇందిరమ్మ ఇండ్ల పనులు
హౌసింగ్ కార్పొరేషన్‌కు ప్రజా ప్రభుత్వం దానికి పునర్జీవం కల్పిస్తుంది
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# సింగపూర్, టోక్యోతో పోటీపడుతోన్న హైదరాబాద్



- అప్పుడు హైటెక్ సిటీపై అవహేళన.. ఇప్పుడు మూసి ప్రక్షాళనపై విమర్శలు
- మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం
- ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదు
- తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం
- హైదరాబాద్ పాత బస్తీ.. ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ
- నగర అభివృద్ధి అడ్డుకునే వారు మనకు శత్రువే
- అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో...

## కాళేశ్వరం కమిషన్‌పై 21న తెలంగాణ హైకోర్టులో విచారణ

విశ్వంభర, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు.

# ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరు..?



- కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదు - ఆ దుర్ఘటనకు అందరూ బాధ్యులే..
- ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా?
- తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపుపై భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్

2లో...



## లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.54 వేల కోట్ల పెట్టుబడులు

2 లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం
ప్రపంచంలోని అతి పెద్ద క్లస్టర్లలో ఒకటిగా హైదరాబాద్
దేశంలో ఈ ఘనత సాధించిన ఒకే ఒక్క నగరం
ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2లో...





## మార్వాడీలు ఐఎస్ఐ తీవ్రవాదుల కంటే ప్రమాదకరం

వారు తమ వ్యాపారాలను పట్టణం నుంచి పల్లె వరకు విస్తరించారు
రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టిస్తున్నారు
మార్వాడీలు తమ వ్యాపారాల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు
తెలంగాణ వ్యాపారస్తులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి
వైశ్య వికాస వేదిక వైశ్యులకు అండగా ఉంటుంది
వైశ్య వికాస వేదిక చైర్మన్ డాక్టర్. కాచం సత్యనారాయణ గుప్త
మార్వాడీలు తెలంగాణలో కొత్త షాప్ పెడితే పగలగొడతాం: డాక్టర్ పిడమర్తి రవి.
తెలంగాణ బచావో మూమెంట్ మార్వాడి గో బ్యాక్ ఉద్యమ సంఘం ఆవిర్భావం

2లో...

## జైల్లో 30రోజులు.. పదవి ఔట్

లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన అమిత్ షా
తీవ్రా నేరారోపణలతో అరెస్టయి, 30రోజులు నిర్బంధంలో ఉంటే పదవి నుంచి తొలగింపు
ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రులకు వర్తింపు
స్వచ్ఛందంగా తప్పుకోకపోతే, ఆటోమేటిక్‌గా కోల్పోనున్న పదవి
ఈబిల్లుపై ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన
రాజ్యాంగం, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు ఆరోపణలు
అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం
బిల్లు ప్రతులు చించి వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు
ప్రతిపక్ష నిరసనల నడుమ సభ వాయిదా
రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు: టీఎంసీ

2లో...

## ‘అగ్ని-5’ మధ్యంతర శ్రేణి క్షిపణి పరీక్ష విజయవంతం

**‘స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్’ ఆధ్వర్యంలో ఈ పరీక్ష**
**ఈ క్షిపణి పరిధి దాదాపు 5 వేల కిలోమీటర్లు**
**వెల్లడించిన రక్షణశాఖ వర్గాలు**

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** వ్యూహాత్మక సైనిక సామర్థ్యాలను చాటుతూ.. మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి ‘అగ్ని-5’ని భారత్ విజయవంతంగా పరీక్షించింది. రక్షణ శాఖ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఒడిశాలోని చాందీపుర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి నిర్వహించిన ఈ ప్రయోగం.. అన్ని సాంకేతిక, కార్యాచరణ పరామితులను అందుకున్నట్లు ప్రకటించాయి. ‘స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్’ ఆధ్వర్యంలో ఈ పరీక్ష జరిగినట్లు తెలిపాయి. ఈ క్షిపణి పరిధి దాదాపు 5 వేల కిలోమీటర్లు. చివరిసారి గతేడాది మార్చి

11న ‘మిషన్ దివ్యాస్త్ర’ పేరుతో.. బహుళ లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యంతో రూపొందించిన ‘అగ్ని-5’ క్షిపణిని భారత్ పరీక్షించింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ అధునాతన క్షిపణిని ‘మల్టీపుల్ ఇండిపెండెంట్ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికల్’ సాంకేతికతతో రూపొందించారు. దీనిద్వారా ఒకే క్షిపణి సాయంతో అనేక వార్‌హెడ్లను వేర్వేరు లక్ష్యాలపై ప్రయోగించవచ్చు. ఈ ఏడాది జులైలో అగ్ని-1 స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించారు.

## ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరు



కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదు - ఆ దుర్ఘటనకు అందరూ బాధ్యులే
ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా?
తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపుపై భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్

2లో...

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

‘ది ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025’
పేరిట తీసుకొచ్చిన కేంద్రం
లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
నిబంధనల్ని ఉల్లంఘిస్తే మూడేళ్ల జైలు, కోటి వరకు జరిమానా

2లో...

ప్రజా విశ్వంభర

# సింగపూర్, టోక్యోతో పోటీపడుతోన్న హైదరాబాద్

**మొదటిపేజీ తరువాయి...**

**విశ్వంభర, హైదరాబాద్:** రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు



లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుంది. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకొనే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. హైదరాబాద్ పాత బస్తీ.. ఓల్డ్ సిటీ కాదు. ఒరిజినల్ సిటీ. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నాం. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నాం. నగర అభివృద్ధి అడ్డుకునే వారు మనకు శత్రువే" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరు

## విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపుపై భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్

విశ్వంభర, హైదరాబాద్: జీహెచ్ఎంసీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు అంశంపై భారతి ఎయిర్‌టెల్ తెలంగాణ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భారతీ ఎయిర్‌టెల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఎయిర్‌టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక విచారణ చేపట్టారు. కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని జస్టిస్ నగేష్ భీమపాక ప్రశ్నించారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్త దయ చూపాలి"అని హైకోర్టు వ్యాఖ్యానించింది. విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటున్నందుకు డబ్బు చెల్లిస్తున్నామని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.



ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కేబుళ్లు కట్ చేస్తున్నారని.. ఇంటర్‌నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్‌నెట్ సేవలు ఎందుకని టీజీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది అన్నారు. స్తంభానికి పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపుపై టీజీఎస్పీడీసీఎల్, జీహెచ్ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుళ్లు తొలగించవద్దని ఆదేశించింది.

# లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.54 వేల కోట్ల పెట్టుబడులు



విశ్వంభర, తెలంగాణ బ్యూరో:
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో లైఫ్ సైన్సెస్ రంగం అద్భుత ప్రగతి సాధించిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. డిసెంబరు 2023 నుంచి ఇప్పటి దాకా ఈ రంగంలో రూ.54 వేల కోట్ల పెట్టుబడులు సాధించి గ్లోబర్ లీడర్ గా ఎదిగిందని ఆయన తెలిపారు. బుధవారం నాడు హైదరాబాద్ లో జరిగిన తెలంగాణా లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ ఆరో బోర్డు సమావేశంలో చైర్మన్ హెూదాలో ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైఫ్ సెన్సెస్ లో భాగమైన ఔషధ తయారీ, మెడికల్ టెక్నాలజీ, టీకాల ఉత్పత్తి రంగాల్లో కొత్తగా 2 లక్షల పైచిలుకు ఉద్యోగాలు సృష్టించగలిగామని శ్రీధర్ బాబు వివరించారు. ప్రపంచంలోని అతి పెద్ద 7 లైఫ్ సైన్సెస్ క్లష్టర్లలో హైదరాబాద్ ఒకటిగా నిలబడింది. దేశంలో ఈ ఘనత సాధించించిన ఒకే ఒక్క నగరం హైదరాబాద్'.'లిల్లీ, యామ్ జెన్, ఎంఎస్ డి, జోయెటిస్, ఎవర్ నార్త్, ఒలింపస్ లాంటి దిగ్గజ సంస్థలు హైదరాబాద్ ను ఎంపిక చేసుకున్నాయి'.'త్వరలో తెలంగాణా నెక్ట్స్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటిస్తాం.
పరిశ్రమలను పెద్ద ఎత్తున ఆకర్షించే అత్యుత్తమ విధానంగా ఉంటుంది'.'2030 నాటికి రాష్ట్ర లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థను 250 బిలియన్ డాలర్లకు తీసుకువెళ్లాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. దీనితో ఏసియా లైఫ్ సెన్సెస్ రాజధానిగా తెలంగాణా శిఖరాగ్రానికి చేరుకుంటుంది'.'తెలంగాణా స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఏర్పాటు కోసం సాధ్యాసాధ్యాల నివేదిక రూపొందించాలి'.తెలంగాణా లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ బోర్డు సమావేశం లో బోర్డు సభ్యులు డా.రెడ్డీస్ ల్యాబ్స్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఇడి, సిఇఓ డా. సత్యనారాయణ చావ, స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, శక్తి నాగప్పన్ లు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరు



విశ్వంభర, హైదరాబాద్: జీహెచ్ఎంసీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు అంశంపై భారతి ఎయిర్‌టెల్ తెలంగాణ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భారతీ ఎయిర్‌టెల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఎయిర్‌టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక విచారణ చేపట్టారు. కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని జస్టిస్ నగేష్ భీమపాక ప్రశ్నించారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్త దయ చూపాలి"అని హైకోర్టు వ్యాఖ్యానించింది. విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటున్నందుకు డబ్బు చెల్లిస్తున్నామని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కేబుళ్లు కట్ చేస్తున్నారని.. ఇంటర్‌నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్‌నెట్ సేవలు ఎందుకని టీజీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది అన్నారు. స్తంభానికి పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపుపై టీజీఎస్పీడీసీఎల్, జీహెచ్ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుళ్లు తొలగించవద్దని ఆదేశించింది.

# జైల్లో 30రోజులు.. పదవి ఔట్

దేశ రాజకీయాల్లో మరొక కీలక మలుపు తిరగబోతుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెరపైకి తెచ్చిన బిల్లుపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు కూడా దీనికి మినహాయింపు కాదని చెప్పడంతో, ఈ బిల్లు మరింత హాట్ టాపిక్ అవుతోంది. ఈ కొత్త చట్టం ప్రకారం.. ఎవరైనా ప్రజా ప్రతినిధి ఐదేళ్లకిపైగా శిక్షపడే నేరంలో ఆరోపణలు ఎదుర్కొంటూ 30 రోజులు నిర్బంధంలో ఉంటే, 31వ రోజు పదవికి రాజీనామా చేయాల్సిందే. స్వచ్ఛందంగా తప్పుకోకపోతే, ఆటోమేటిక్‌గా పదవి నుంచి తొలగింపును చవిచూడాల్సి వస్తుంది. అంటే, ఎవరైనా ప్రధానమంత్రి అయినా సరే, ముఖ్యమంత్రి అయినా సరే.. నిబంధన అందరికీ సమానంగా వర్తించనుంది. ఇంతవరకు రాజ్యాంగంలో ఇలాంటి నిబంధనలు లేకపోవడంతో, నేరారోపణలు ఎదుర్కొంటున్న నేతలు పదవిలోనే కొనసాగేవారు. దీంతో ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని, పరిపాలనపై ప్రతికూల ప్రభావం పడుతోందని కేంద్రం భావిస్తోంది. ఇదే కారణంగా ఈ బిల్లును తేవాల్సి వచ్చిందని అధికార వర్గాలు అంటున్నాయి. అయితే ఈ బిల్లుపై ప్రతిపక్షం తీవ్రంగా మండిపడుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ.. "ఇది రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరచడానికే కేంద్రం వేసిన పన్నాగం" అంటూ ఆరోపిస్తోంది.

**లోక్‌సభలో ప్రవేశపెట్టిన అమిత్ షా..**

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే మూడు బిల్లులను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగం, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు ఆరోపించాయి. ఈ బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారనే విమర్శలను అమిత్ షా తోసిపుచ్చారు. వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు ప్రకటించారు. బిల్లులను ప్రవేశపెట్టిన సందర్భంలో లోక్‌సభలో అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు బిల్లు ప్రతులను చించి విసిరారు.
వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హెూంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ.. అరెస్టుకు ముందే నైతిక కారణాలతో తాను రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానన్నారు. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ.. రాజ్యాంగ పదవుల్లో కొనసాగడం తగదన్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నిరసనల నడుమ సభ వాయిదా పడింది. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు
నిర్బంధంలో ఉంటే ప్రధానినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రినిబీ రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకూ అనుమతిస్తుందని అధికార వర్గాలు వెల్లడించాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెలరోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

విశ్వంభర, నేషనల్ బ్యూరో: డబ్బులతో ముడిపడిన ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహణను నిషేధించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 'ది ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025' పేరిట తీసుకొచ్చిన ఈ బిల్లును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కొంతమంది బానిస కావడం, మనీలాండరింగ్, ఆర్థిక మోసాల వంటివి ఇటీవల కాలంలో పెరిగిపోయిన నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ గేమ్స్, ఈ-స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లును రూపొందించారు. నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేదా రూ.కోటి వరకు జరిమానా, లేదా ఆ రెండూ విధించాలని ప్రతిపాదించారు.

# మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

విశ్వంభర, హైదరాబాద్: పేదలకు ఇళ్లు నిర్మించడంలో గత పదేళ్ల కాలంలో ఆనాటి పాలకులు మాటలకే పరిమితమైతే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 2 లక్షల ఇందిరమ్మ ఇండ్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నిర్మించిన కాన్ఫరెన్స్ హాల్ ను, ఆధునీకరించిన కార్యాలయ ఛాంబర్లను బుధవారం నాడు మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పేదవాడి ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు అవుతున్నదన్నారు. గతంలో హౌసింగ్ కార్పొరేషన్ ను దాదాపు మూసివేసే స్థాయికి తీసుకెళ్లితే, ప్రజా ప్రభుత్వం దానికి పునర్జీవం కల్పిస్తున్నదని అన్నారు. అందుకనే ఆ కార్పొరేషన్ లో పనిచేసే సిబ్బందికి కూడా మంచి వసతులను కల్పిస్తూ ఇంకా పటిష్టం చేస్తామన్నారు. కార్పొరేషన్ సిబ్బంది ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి లక్ష్యసాధనకు తోడ్పాటును అందించాలని కోరారు. గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు వస్తాయన్న భరోసా కల్పించగలిగామని, ఇది చేతల ప్రభుత్వమని, ఇప్పటికే గ్రామాల్లో కొనసాగుతున్న పనులే నిదర్శనమని అన్నారు. ప్రతికూల ఆర్థిక పరిస్థితులున్నప్పటికీ ప్రతి సోమవారం లబ్ధిదారులకు చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి గౌతం ప్రసంగిస్తూ కార్పొరేషన్ ను పూర్తి స్థాయిలో పునరుద్దరించే చర్యల్లో భాగంగా, జిల్లాల్లో ఎఇలనియామకంతో పాటు, అవసరమైన మేరకు ఇతర విభాగాల అధికారుల సేవలను వినియోగించుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని మంత్రి అభినందించారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం తోపాటు హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్వాడీలు ఐఎస్ఐ తీవ్రవాదుల కంటే ప్రమాదకరం




విశ్వంభర, హైదరాబాద్: మార్వాడీలు ఐఎస్ఐ తీవ్రవాదుల కంటే ప్రమాదకరం అని మార్వాడీలు తమ వ్యాపారాలను పట్టణం నుంచి పల్లె వరకు విస్తరించి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టిస్తున్నారని వైశ్య వికాస వేదిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో పిడమర్తి రవి ఆధ్వర్యంలో తెలంగాణ బచావో మూమెంట్ మార్వాడి గో బ్యాక్ ఉద్యమ సంఘం ఆవిర్భావ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ యావత్తు తెలంగాణ వ్యాపారస్తులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మార్వాడీలు తమ వ్యాపారాల్లో ఎక్కడ కూడ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. తెలంగాణ మార్వాడీలకు తెలంగాణ వైశ్యులకు కంచం, మంచం పొత్తు లేదని అన్నారు. వారు ఈ తెలంగాణ రాష్ట్రంలోని సంప్రదాయమైన సంస్కృతిని భంగం చేస్తున్నారని అన్నారు. వైశ్య వికాస వేదిక ఎల్లప్పుడూ పేద వైశ్యులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతినీ కూడా విధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ లోని విశ్వ బ్రాహ్మణులు , చేనేత కార్మికులతో పాటు వివిధ కులవృత్తులు , చిరు వ్యాపారాలు నిర్వీర్యం అయిపోతున్నాయని అన్నారు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్టంలో కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి మనుగడ ప్రశ్నార్ధకం అవుతుందన్నారు. అనంతరం తెలంగాణ బచావో మూమెంట్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశ వ్యాపారులు ఎవరైనా సరే కొత్త షాపు పెడితే పగల కొడుతామని ఇకముందు ఉద్యమం మూడు రూపాలలో ఉంటుందని మొదటి దశలో కొత్త షాపులు పెట్టనివ్వం రెండవ దశలో కల్తీ వస్తువులను పట్టుకొని శిక్షిస్తాం మూడో దశలో ఉత్తర వ్యాపారస్తులు తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్ళిపోవాలి అనే నిదానదంతో తెలంగాణ బచావో మూమెంట్ పనిచేస్తుందని అన్నారు. తెలంగాణలో ఎలాంటి సంబంధం లేని మార్వాడీలు ఇక్కడ మాదే అని చెలామణి అవుతున్నాడు. ఈ గడ్డపై పుట్టి ఈగడ్డపై పెరిగిన మాకే ఈ ప్రాంతాన్ని కల్తీమయం నుండి కాపాడుకునే కర్తవ్యం బాధ్యత ఉందని అన్నారు. ఇప్పటినుంచి తెలంగాణలో మార్వాడీల ఆటలు సాగవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాత్లావత్ రాజేష్ నాయక్, జన జాగృతి పురం రాష్ట్ర అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి, మాస్టర్ జి,విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాండురంగ చారి, నరసింహచార్యులు,నాయిని బ్రహ్మ సంఘం నాయకులు నగేష్, రియల్ ఎస్టేట్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్, విశ్వంభరా చీఫ్ ఎడిటర్ దయాకర్, రాపోలు రాములు,ఓయూ జెఏసి డాక్టర్ ముత్యం గౌడ్, డాక్టర్ వీరేందర్, ఉపేందర్, మహమ్మద్ రహీం నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు మిట్ట యాదయ్య, శ్రీనాథ్ రావు వడ్డే,బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, గజ్జల మల్లికార్జున్, జెస్సి,మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, దేవరకొండ నరేష్, చెవు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## అది కేవలం నాపై జరిగిన దాడి మాత్రమే కాదు: ఢిల్లీ సీఎం



విశ్వంభర, నేషనల్ బ్యూరో: ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సివిల్ లైన్స్‌లోని అధికారిక నివా సంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ వ్యవహారంపై సీఎం రేఖా గుప్తా తొలిసారి స్పందించారు. ఇది కేవలం తనపై జరిగిన దాడి కాదని.. ఢిల్లీకి సేవ చేయాలనే, ప్రజాసంక్షేమానికి పాటుపడాలనే తమ సంకల్పంపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు.' 'బుధవారం ఉదయం ప్రజాఫిర్యాదుల విచారణ సందర్భంగా దాడి జరిగింది. ఇది కేవలం నాపై జరిగిన దాడి కాదు. ఢిల్లీకి సేవ చేయాలనే, ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలనే మా సంకల్పంపైనా జరిగిన పిరికిపంద ప్రయత్నం. ఈ ఘటనానంతరం షాక్‌కు గురయ్యాను. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు సీఎం రేఖా గుప్తా తన అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయి' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ వ్యక్తి.. కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే ఆమెపై దాడి చేశాడు. వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నారు. రేఖా గుప్తాను వెంటనే వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి.

## తెలంగాణ రాజకీయాల్లో

# హాట్ టాపిక్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక!



### కాంగ్రెస్ పార్టీ నుండి రేసులో నలుగురు.. వినిపిస్తున్న మహ్మద్ అజారుద్దీన్,నవీన్ యాదవ్, గుర్రంమురళి గౌడ్,బొంతు రామ్మోహన్ పేర్లు

విశ్వంభర, హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ప్రధాన పా రాజకీయ పార్టీలు అన్ని ఫోకస్ పెట్టాయి. బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో కాళీ అయిన ఈ సీటు కోసం మూడు ప్రధాన పార్టీలు తలపడుతున్నాయి. ఇక రెండు జాతీయ పార్టీలు ఇప్పటికే రంగంలోకి దిగగా బిఆర్ఎస్ ఆచితూచి వ్యవహరిస్తుంది. అభ్యర్థిని ఖరారు చేశాకే జనంలోకి వెళ్లాలని ఆ పార్టీ ఆలోచనగా ఉంది. ఇక రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ రూపం లో మొదటి ఉప ఎన్నికను ఎదురుకున్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ సిట్టింగ్ సీటును తన ఖాతాలో వేసుకుంది . ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ అదే సీను రిపీట్ చేయాలనీ భావిస్తోంది. అందుకే ఈ ఉపఎన్నికను కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. గ్రేటర్ పరిధిలోని సీటు కావడంతో ఈ ఎన్నిక ప్రాధాన్యత సంతరించుకుంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవకపోవడం ఆ పార్టీని ఇబ్బంది పెట్టింది. ఇప్పుడు ఆ లోటును తీర్చుకోవాలన్న పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే నియోజకవర్గాన్ని మూడు భాగాలుగా విభజించి మంత్రులు తుమ్మల,వివేక్,పొన్నం లకు ఒక్కొక్కరికి రెండు డివిజన్ ల చొప్పున కేటాయించారు .

**టికెట్ రేసులో ఉన్నది వీళ్ళే ..!**

ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరు బరిలో దిగుతారన్న దానిపై ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం పార్టీ లోపల నాలుగు,ఐదు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మొదటి పేరు మహ్మద్ అజారుద్దీన్.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున అదే స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇప్పుడు మళ్లీ అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. తనకు హైకమాండ్ సపోర్ట్ కూడా ఉందని ఆయన ప్రచారం చేసుకుంటున్నారు. మరోపేరు నవీన్ యాదవ్.. గతంలో ఎంఐఎం తరఫున జూబ్లిహిల్స్ నుంచి పోటీ చేసి.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లోకి వచ్చిన నేత. తనకు ఓ అవకాశం ఇస్తే గెలుస్తానని నమ్మకంగా ఉన్నారు. ఇక మూడో పేరు గుర్రం మురళి గౌడ్ ఈయన కూడా జూబ్లీహిల్స్ సీటుపై ఆసక్తి చూపుతున్నారు . గతం లో జూబ్లీ హిల్స్ నుండి ఏమ్మెల్యే గా పోటీచేయడం, అలాగే కార్పొరేటర్ గా పని చేయడం , మరియు వారి కుమారుడు గుర్రం సంజయ్ గౌడ్ కూడా యూసుఫ్ గూడా కార్పొరేటర్ గా పనిచేయడం తో జూబ్లీహిల్స్ నియోజక వర్గ ప్రజలతో తనకు తన కుటుంబానికి ఉన్న సత్సంబంధాలు , అనుభవం దృష్ట్యా ఈ సారి తప్పకుండ తనకు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇస్తుందనే నమ్మకం తో , ఇప్పటికే ఆయన నియోజకవర్గం లో తన గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టారని తెలుస్తోంది. అలాగే గతంలో హైదరాబాద్ మేయర్‌గా పనిచేసిన బొంతు రామ్మోహన్, కూడా ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు గట్టిగ తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు . నియోజకవర్గంలో ప్రజలకు సుపరిచితమైన వ్యక్తి కావడంతో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునికాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ మేయర్ వైపు కూడా దృష్టి సారించినట్టు తెలుస్తుంది. ఇక వీళ్లతో పాటు ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, పీజేఆర్ కుమార్తె అయిన ఆమె కూడా జూబ్లీహిల్స్ టికెట్ రేసులో ఉన్నారు. అలాగే జెట్టి కుసుమ కుమార్ కూడా టికెట్ ఆశిస్తున్నారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన కుసుమ కుమార్, తన సామాజిక నేపథ్యం తనకు కలిసొస్తుందని ధీమాగా ఉన్నారు. మైనారిటీ నాయకుడు మహ్మద్ ఫహియుద్దీన్ ఖురేషీ కూడా టికెట్ కోసం లాబీయింగ్ చేస్తున్నారు. ఆయనకు నియోజకవర్గంలో మైనారిటీ ఓటర్ల మద్దతు ఉ ందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, అధిష్ఠానం సర్వే నిర్వహించి అభ్యర్థిని ఖరారు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అభ్యర్థి ఎంపికలో పార్టీలో ఒక నిర్దిష్ట ప్రక్రియ ఉ ందని, అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. మరి ఫైనల్‌గా ఎవరు బరిలోకి దిగుతారు? కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గుతుంది? ఈ ఎన్నికల్లో ఎలాంటి అద్భుతాలు చోటుచేసుకుంటాయో చూడాలి మరి!

## మేడారం మహా జాతర నిర్వహణకు

# రూ. 150 కోట్లు మంజూరు

### - ఉత్తర్వులు జారీ చేసిన గిరిజన సంక్షేమ శాఖజాతరను మరింత గొప్పగా నిర్వహిస్తామన్న మంత్రి సీతక్క

విశ్వంభర, హైదరాబాద్: మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల ఆధ్యాత్మిక కుంభమేళాగా పిలిచే ఈ మహోత్సవం విజయవంతంగా సాగేందుకు, మేడారం లో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతర ఎన్నడూ లేని రీతిలో వైభవోపేతంగా జరగనుందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్క,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ "ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆదివాసీల గౌరవానికి ప్రతీక. మేడారం మహా జాతర కోసం రూ. 150



కోట్లు మంజూరు చేయడం, ఆదివాసీ గిరిజనుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి, ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం. ఈ సారి జాతర మరింత గొప్పగా, చారిత్రాత్మకంగా జరుగనుంది" అని పేర్కొన్నారు.

## రాజీవ్ వల్లే నేను మంత్రి స్థాయికి ఎదిగా ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను లీడర్‌గా నిలిచా

### వరంగల్ రాజీవ్ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

విశ్వంభర, వరంగల్ : మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాడు ఆయన హయాంలో స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వ్లలనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్ గా నిలిచానని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని ఆయన ఈ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటరును దేశానికి



పరిచయం చేసిన మహనీయుడన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా,సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ముందుకు తీసుకెళుతున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు.

## కర్నూలు జిల్లాలో విషాద ఘటన నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి

### ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

విశ్వంభర, కర్నూలు :కర్నూలు జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. నీటి కుంటలో ఈతకు దిగి ఆరుగురు చిన్నారులు మృతి చెందారు. ఆస్పరి మండలం చిగలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు గ్రామ శివారులోని కొండ ప్రాంతంలో ఉన్న కుంటలో ఈత కొట్టేందుకు వెళ్లారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలో భారీగా నీరు చేరింది. ఈ క్రమంలో కుంటలో ఈతకు దిగిన ఐదవ తరగతి చదువుతున్న శశికుమార్, కిన్నెర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ అనే ఆరుగురు విద్యార్థులు ఆడుకుంటూ విద్యార్థులు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో విద్యార్థి గ్రామంలోకి వెళ్లి ప్రమాదం విషయం తెలిపాడు. ఆరుగురు చిన్నారులు మృతి చెందడంతో చిగలి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కర్నూలు జిల్లా, ఆస్పరి మండలం, చిగిలిలో ఆరుగురు చిన్నారుల మృతి చెందడంపై



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న చిన్నారుల మృతి వారి కుటుంబాలకు తీరని కడుపుకోతను మిగిల్చిందన్నారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు...ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## చేనేత, నేత ఉత్పత్తులపై

# జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలి

### కేంద్ర ఆర్థిక మంత్రికి బొల్ల శివ శంకర్ బహిరంగ లేఖ

విశ్వంభర, హైద్రాబాద్: చేనేత, నేత ఉత్పత్తులపై జీ ఎస్టీ మినహాయించాలని, దేశం అంతటా లక్షలాది మంది చేనేత కార్మికుల తీవ్ర ఆందోళనలను మీ దృష్టికి తీసుకురావాలి అనుకుంటున్నానని అఖిలభారత పద్మశాలి చేనేత విభాగ ఇన్‌ఛార్జ్, రాజకీయ విభాగ అధ్యక్షులు బొల్ల శివ శంకర్ అన్నారు. ఈమేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి బహిరంగలేఖ రాశారు. చేనేతలు, నేతకార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చేనేత రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు, గ్రామీణ భారతదేశానికి సాంస్కృతిక మరియు ఆర్థిక వెన్నెముక. తరతరాలుగా, ఇది కుటుంబాలను నిలబెట్టింది, వారసత్వాన్ని సంరక్షించింది మరియు మహిళలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించింది. దురదృష్టవశాత్తూ, ఈ రంగం నేడు మనుగడ కోసం పోరాడుతోంది. చేనేత కార్మికులు పెరుగుతున్న ఇన్‌పుట్ మరియు లేబర్ ఖర్చులు, తగ్గుతున్న ఆర్డర్‌లు మరియు కార్పొరేట్ ఆధారిత పవర్ లూమ్‌లు మరియు చౌకగా దిగుమతి చేసుకున్న ముద్రిత వస్త్రాల నుండి భారీ పోటీని ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్ల మధ్య, ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో జీఎస్టీ మినహాయింపుపై సమాజం అధిక అంచనాలను కలిగి ఉంది. వారి నిరాశ వారి సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది.



చేనేత సంఘం గత మూడు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా జీఎస్టీ ఉద్యమాన్ని'' నిర్వహిస్తోం దని, దక్షిణ భారత నేత బెల్ట్‌ల నుండి మాత్రమే కాకుండా గుజరాత్ నేత కార్మికుల నుండి కూడా భాగస్వామ్యం ఉందని పేర్కొనడం ముఖ్యం, ఇది ఈ డిమాండ్ యొక్క తీవ్రత మరియు ఆవశ్యకతను ప్రతి బింబిస్తుం ది. ఇంకా, డాక్టర్ గణపతి రాజ్‌కు మార్ పి లేవనెత్తిన పార్లమెంటరీ ప్రశ్నకు సమాధానంగా, ఆర్థిక మంత్రిత్వ శాఖ స్వయంగా చేనేత, హస్తకళ ఉత్పత్తులు, బియ్యం మరియు తవుడుపై జీ ఎస్టీ ని తగ్గించే అవకాశాన్ని ప్రస్తావించింది. ఈ అంగీకారం డిమాండ్ యొక్క చట్టబద్ధతను మరియు జీ ఎస్టీ కౌన్సిల్ ద్వారా దిద్దుబాటు చర్యలకు ఉన్న అవకాశాన్ని హైలైట్ చేస్తుంది. మీ మిత్రపక్ష ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, చేనేత కార్మికుల సంక్షేమం మరియు ఈ రంగం పునరుజ్జీవనంపై దృష్టి సారించి రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమగ్ర సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రాలు ఇప్పటికే ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. జాతీయ నాయకత్వం ఇప్పుడు చాలా కీలకం. ఈ సందర్భంలో జీ ఎస్టీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా మీ నాయకత్వం చేనేత మరియు నేత ఉత్పత్తులపై జీ ఎస్టీ నుండి పూర్తి మినహాయింపును పరిగణించాలని నేను వినయంగా కోరుతున్నాను. ఈ నిర్ణయం చేతివృత్తులవారికి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది, గ్రామీణ ఉపాధిని ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశ ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును కాపాడుతుంది. ఇది కార్పొరేట్‌లు మరియు దిగుమతి చేసుకున్న వస్తువులకు వ్యతిరేకంగా చిన్న నేత కార్మికులకు న్యాయమైన పోటీని కూడా సృష్టిస్తుంది. మేడమ్, లక్షలాది నేత కుటుంబాలు, వీరిలో చాలా మంది మహిళలు మరియు బలహీన వర్గాలకు చెందినవారు, మద్దతు కోసం మీ జోక్యాన్ని ఎదురు చూస్తున్నారు. జీ ఎస్టీ కౌన్సిల్ ద్వారా ప్రకటించిన చేనేత మరియు నేత ఉత్పత్తుల కోసం "నో జీ ఎస్టీ" విధానం, జీవనోపాధిని కాపాడటంలో మరియు భారతదేశ సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక చారిత్రాత్మక అడుగు అవుతుంది.

## భద్రాచలం వద్ద 47 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

విశ్వంభర, భద్రాచలం: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటితో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం ఉధృతంగా పెరుగుతోంది. బుధవారం రాత్రి 8 గంటలకు గోదావరి నీటిమట్టం 47.4 అడుగులు దాటి ప్రవహిస్తోంది. 48 అడుగులు దాటితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం వద్ద రహదారిపైకి వరద నీరు చేరడంతో దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం మండలాలకు రాకపోకలు స్తంభించాయి. మరోవైపు గోదావరి దిగువన ఉన్న ముంపు మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి మురుమూరు గ్రామం వద్ద వరద నీరు చేరడంతో చింతూరు, కూనవరం, వీఆర్ పురం మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం కల్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. వరద నీరు పట్టణంలోకి రాకుండా అధికారులు గోదావరి కరకట్టకు ఉన్న స్లూయిజ్‌లను మూసి వేశారు.

## విద్యలో డిజిటల్ విప్లవం.. యూఎడ్యుకేట్‌తో ఎన్‌సిఈఆర్‌టి కీలక ఒప్పందం



విశ్వంభర, నేషనల్ బ్యూరో: భారతదేశ విద్యారంగంలో సంచలన మార్పులు తీసుకొచ్చే ప్రాజెక్టుకు జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ మండలి (ఎన్‌సిఈఆర్‌టి) శ్రీకారం చుట్టింది. యూఎడ్యుకేట్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో ఓ కీలక ఒప్పందంపై సంతకం చేసింది. విద్యను మరింత ఇంటరాక్టివ్‌గా, సాంకేతిక ఆధారితంగా మార్చడమే లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకుంది. యూఎడ్యుకేట్ సహకారంతో ఎన్సీఈఆర్టీ తన మొత్తం పాఠ్యాంశాల్ని కాట్‌బుక్ అనే ఇంటరాక్టివ్ డిజిటల్ ఫార్మాట్‌లోకి మార్చనుంది. ఈ ఫార్మాట్‌లో చదివే విద్యార్థులకు పాఠ్యాంశం వీడియోలు, యానిమేషన్‌లు, 3డీ మోడల్స్, సిమ్యులేషన్ల వంటి వివిధ మాధ్యమాలు అందుబాటులో ఉంటాయి. తద్వారా క్లిష్టమైన అంశాలను సైతం విద్యార్థులు సులభంగా అర్థం చేసుకొనేలా రూపొందిస్తున్నారు. ఈ ఒప్పందం సందర్భంగా యూఎడ్యుకేట్ గ్లోబల్ వ్యవస్థాపకుడు, ఎండీ శరత్ కాకుమాను మాట్లాడారు. ఈ ఒప్పందం భారతీయ విద్యను మార్చే ప్రయాణంలో కీలక ఘట్టమన్నారు. కాట్‌బుక్ ద్వారా తాము టీచర్లు, విద్యార్థులకు బోధనలో సహకారం అందిస్తామన్న ఆయన.. విద్యను మరింత సరదాగా, అందరికీ చేరేలా అన్ని భాషల్లో అందేలా చేస్తామన్నారు. ప్రతి పిల్లవాడికీ నాణ్యమైన విద్య అందించాలనే తమ సంకల్పం ఈ ఒప్పందం ద్వారా నెరవేరబోతోందన్నారు. దీన్ని తొలుత కొన్ని రాష్ట్రాల్లో పైలట్ ప్రోగ్రామ్‌గా అమలు చేసి ఆ తర్వాత వచ్చే 18 నెలల్లో దీన్ని దేశ వ్యాప్తంగా విస్తరించనున్నారు. ఈ ఒప్పంద పత్రాలపై ఎన్సీఈఆర్టీ కార్యదర్శి అమన్ శర్మ, యూఎడ్యుకేట్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ డైరెక్టర్ మన్‌ప్రీత్ చద్దా ఉన్నతాధికారుల సమక్షంలో సంతకాలు చేశారు. జాతీయ విద్యా విధానం 2020, డిజిటల్ ఇండియా మిషన్ లక్ష్యాలకనుగుణంగా విద్యారంగంలో జరిగే ఉన్నత ప్రయోగాల్లో ఈ ప్రాజెక్టు ఒకటిగా నిలుస్తుందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు. కాట్‌బుక్ డిజిటల్ పుస్తకాల్లో ఏఐ ఆధారిత క్లాస్‌రూమ్ టూల్స్, అనువాదాలు, డిక్షనరీలు, ఆడియో బుక్స్ వంటి సౌకర్యాలు ఉంటాయి. విద్యార్థులు నేర్చుకొనే విధానాన్ని ఉపాధ్యాయులే ప్రత్యక్షంగా పర్యవేక్షించి.. వారు ఎదుర్కొనే ఇబ్బందులను గమనించి మరింత మెరుగైన బోధనా పద్ధతులను అనుసరించొచ్చు. విద్యార్థులకు సైతం వ్యక్తిగత అవసరాలకు తగిన విధంగా వనరులు ఇందులో అందుబాటులో ఉంటాయి. అయితే, ఇవి ఆఫ్‌లైన్‌లో ఉపయోగించుకొనే అవకాశం ఉండటంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకూ ప్రయోజనం కలగనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దేశంలో దాదాపు 2.5 కోట్ల మందికి పైగా విద్యార్థులు ప్రయోజనం పొందుతారని అంచనా.

# నికార్సయిన పోరాట యోధుడు, బహుజన బాహుబలి ఆలె నరేంద్ర

## (నేడు ఆయన జయంతి )



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌హూ రాజకీయాలో టైగర్ అన్న పేరును సొంతం చేసుకున్న ఏకైకనేత టైగర్ ఆలె నరేంద్ర. చిన్న తనం నుండి దేశ భక్తి ,క్రమశిక్షణ తో హైదరాబాద్‌హూ పాత నగరం లో ఎదిగివచ్చిన నాయకుడు. తన చిన్న తనం లోనే %తీం0% ప్రభావం తో హిందుత్వ వాదాన్ని నర నరాన జీర్ణించుకున్న నేత. పాతబస్తీ రాజకీయాలు ఆయన కార్యక్షేత్రం అయినప్పటికి హైద్రాబాద్నగరం మొత్తం ఆయన ప్రభావం ప్రబలంగా ఉండేది.దేశ రాజకీయాల్లోహూ మోడీ ఎంతటి ఇమేజ్ సొంతం చేసుకున్నడో,హైదరాబాద్ నగర రాజకీయ లో నరేంద్ర అంతటి ముద్ర వేశారు. నరేంద్ర స్ఫూర్తితో నగర బిజెపిలో ఎంతో మంది నేతలు ఎదిగారు,బీజేపీ అంటే నరేంద్ర నరేంద్ర అంటే బీజేపీ అన్న స్థాయిలోహూ ప్రచారం ఉనికిలో ఉండేది. నగర రాజకీయాలో చెరగని ముద్ర వేసిన ఆలే నరేంద్ర బీజేపీ నేతగా, కార్మిక నేతగా కట్టర్ హిందుత్వ వాదిగా గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక ముఖ్య నేతగా,హూహూ ఈ రోజు హైద్రాబాద్ వినాయక చవితి కేంద్రంగా మారింది అంటే ఆయన కృషి ఫలితమే. అయోధ్య రామ మందిరం కోసం జరిగిన ఉద్యమం లో దక్షిణ భారతంహూ నుండి బలమైన గొంతుకని వినిపించిన అతి కొద్ది మంది నేతల్లో నరేంద్ర ప్రముఖుడు. అయోధ్య ఉద్యమంలో పోలీసులు జరిపిన లాఠి ఛార్జ్ లో చావు అంచులదాకా పోయి వచ్చిన నేత నరేంద్ర. జీవితం అంత పోరాతమయమే, కార్మిక నాయకుడిగా అనేక పోరాటాల్లో పాల్గొని అనేక కోర్ట్ కేసులు ఎదుర్కొన్నా పోరాట యోధులు. 1997 లో బీజేపీ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును స్వాగతిస్తూ ఒక్క ఓటు.. రెండు రాష్ట్రాలు కాకినాడ తీర్మానం చేయడం వెనుక నరేంద్ర కృషి మరువలేనిది . ఇస్త్రీ మడత చెడకుండా ఉద్యమంలో చొరబడి జాతి పితలుగా చలామణిలో ఉన్న నేతలు 1997 సమైక్య రాష్ట్ర ఆవశ్యకత నాటి జోనల్ వ్యవస్థను అపహాస్యం చేస్తూహూ నాటి సమాఖ్య ఆంధ్రప్రదేశ్‌హూ అసెంబ్లీలోహూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న రోజులవి. నరేంద్ర మాత్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బిజెపిని ఒప్పించి మెప్పించి ఒక రాష్ట్రం రెండు రాష్ట్రాలు1997 కాకినాడ తీర్మానం చేయించిన గొప్ప నేత . అనంతరం కేంద్రంలోని వాజ్‌పేయి ప్రభుత్వం చత్తీస్‌గఢ్ ఝూర?ండ్ రాష్ట్రాలు ఏర్పాటు చేసినప్పటికీ తెలంగాణను మాత్రం చంద్రబాబు వత్తిడికి తలొగ్గి ఏర్పాటు చేయలేదు. నాటి బీజేపీ వైఖరిని తప్పు పట్టిన ఏకైక నేత కూడా అలె నరేంద్ర మాత్రమే . మెదక్ జిల్లా పశు వధశాలహూ మూసివేయాలని అల్ కబీర్ కంపెనీకి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం చారిత్రాత్మక మైనది .చివరకు ఆ ఉద్యమ ప్రేరణతోటే ఆయన మెదక్ ఎంపీ గా1999ఎన్నికలోలో విజయం సాధించారు. కేంద్రం బీజేపీ పెద్దలు కాకినాడ తీర్మానం చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో బీజేపీ కి రాజీనామా చేసి తెలంగాణ సాధన సమితి ఉద్యమ సంస్థను ఏర్పాటు చేశారు.అనేక ప్రజా సంఘాలు,మేధావుల తో తెలంగాణ సాధన సమితి పోరాటం అజరామమైనది.2001 టీఆర్ఎస్ ఏర్పాటు కావడం తో తెలంగాణ ఉద్యమా కారుల ఐక్యతను బలపరుస్తూ తెలంగాణ మేధావులు ప్రొ.జయశంకర్ లాంటి మేధావుల వత్తిడి మేరకు తెలంగాణ రాష్ట్ర సమితి లో %oo% ను విలీనం చేశారు.కేసీఆర్ స్వయాన నరేంద్ర ఇంటికి వెళ్లి మరి విలీన ప్రక్రియను పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితిలో నెంబర్ టూ గా ఉన్న ఆలే నరేంద్ర ఆ పార్టీలో కీలక బీసీ నేతగా ఉన్నారు. 2004 పార్లమెంట్ ఎన్నికలో మెదక్ పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై మన్మోహన్ సింగ్ యూపీఏ ప్రభుత్వం లో మంత్రిగా పనిచేసారు.తెలంగాణ రాజకీయాలో టీఆర్ఎస్‌లో కీలక నేతగా ఉన్న నరేంద్ర ఇమేజ్ ను జీర్ణించుకోలేని కేసీర్ ఆయన పై అనేక కుట్రలు చేసి రాజకీయంగా దెబ్బతీశారు.ఆకర్షించు, ఉపయోగించుకో వదిలేయి అన్న సిద్ధాంతాన్ని నరనరాన జీర్ణించుకున్న కేసీఆర్‌కు నరేంద్రను రాజకీయంగా దెబ్బతీయాలని కుట్ర పన్నీ తప్పుడు కేసుల్లో ఇరికించారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో బీసీ నుండి ఎదిగి వచ్చిన ఆలె నరేంద్ర లాంటి సీనియర్ నేతను బలి పెట్టి తెలంగాణ బీసీ నాయకత్వాన్ని అణిచివేసిన నేతలు తాజాగా బీసీ రాగం అందుకోవడం విడ్డూరం. ఎంఎల్ఏగా, ఎంపీ గా కేంద్రమంత్రి గా సేవలందించిన ఆలే నరేంద్ర నగర రాజకీయాల్లో మాత్రం చెరగని ముద్ర వేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను నమ్మిన పార్టీకి సైతం రాజీనామా చేసి ఉద్యమ కారుల ఐక్యత కోసం తన సంస్థ ను మరో సంస్థ లో విలీనం చేసిన త్యాగా దనుడు అలె నరేంద్ర తాను జీవం పోసిన గత ప్రభుత్వం ఆయన త్యాగాన్ని,చేసిన సహాయాన్ని మరచి బేమాన్ అయ్యింది.ఉద్యమ కారులకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐనా ఆయన త్యాగానికి గుర్తింపు గా జ్ఞాపిక నిర్మించాలి.ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. ఆయన చరిత్రని పదిల పరచాలి.అప్పుడే ఆయనకు నిజమైన నివాళి.



-దొమ్మాట వెంకటేష్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్.

# దేశంలో 40 వేల మంది రోహింగ్యాలు



భారత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చెప్పిన లెక్క ఇది. ఒక కేసు విచారణ సందర్భంగా ఇటీవలనే అఫిడవిట్ రూపంలో సుప్రీంకోర్టు కోర్టుకు ప్రభుత్వం సమర్పించిన లెక్క ఇది. కానీ వీరి సంఖ్యపై జాతీయ అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు భిన్నమైన లెక్కలు చెబుతున్నారు.సర్కారు చెప్పిన లెక్కకు నాయకులు చెబుతున్న లెక్కలకు దోమ-ఏనుగుల మధ్య ఉన్నంత వ్యత్యాసం కనపడుతున్నది. లక్షన్నర మంది రోహింగ్యాలు ఒక్క హైదరాబాద్ నగరంలోనే ఉన్నారని హైదరాబాద్ లోక్సభ స్థానం నుంచి నిన్నటి సాధారణ ఎన్నికల్లో జాతీయ అధికార పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినావిడ పలు బహిరంగ సభల్లో ప్రకటించారు. ఇప్పటికీ అదే సంగతిని చెబుతూ వస్తున్నారావిడతెలంగాణ నుంచి లోక్సభకు ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్ర ప్రభుత్వంలో హెూం శాఖ సహాయ మంత్రిగా కూడా ఉన్న నాయకుడూ ఇదే తరహాలో మాట్లాడారు. అనేక వేదికల్లో ఇవే సంగతులను ఆయన చాలా కాలంగా చెబుతూ వస్తున్నారు. ఇటీవలే ఆ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఒక శాసనసభ్యుడు కూడా ఇదే తరహాలో మాట్లాడుతూ వస్తున్నారు. ప్రభుత్వం వెలుపల ఉన్నవారు ఇలాంటి అర్థం లేని పొంతన లేని మాటలు మాట్లాడడం వేరు. ప్రభుత్వంలో ఉన్నవారు కూడా అదే తీరులో మాట్లాడడాన్ని ఎలా చూడాలి? రోహింగ్యాల అంశాన్ని చూడవలసిన హెూం శాఖ సహాయ మంత్రి కూడా ప్రభుత్వ లెక్కకు భిన్నంగా అతిశయోక్తితో కూడిన మాటలు మాట్లాడడం ఏమిటి? వాళ్లు ఎంత మంది ఉన్నారనేది ప్రభుత్వమే చెప్పాలి. వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవలసిందీ హెూం శాఖనే కదా. ఆకుకు, పోకకు అందని ఇలాంటి భిన్నమైన పొంతన లేని లెక్కలు చెప్పడం, ప్రచారం చేయడం బాధ్యతా రాహిత్యమే అవుతుంది కదా. అంతే కాదు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సంబంధం లేని ఇతర సామాజిక అంశాలకు ముడి వేయడం కూడా ఈ మధ్య బాగా పెరిగి పోతున్నది.తమ పార్టీ కానీ వారు, ప్రతిపక్ష నాయకులు, తాము ప్రత్యర్థులుగా, శత్రువులుగా భావించే వారు ఏమి మాట్లాడినా రోహింగ్యాల అంశానికి ముడి వేసి మాట్లాడడం జాతీయ అధికార పార్టీ నాయకుల తీరుగా మారిపోయింది. రోహింగ్యాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అధికారం పూర్తిగా ప్రభుత్వానికే ఉంటుంది కదా. అలాంటి చట్ట పరమైన చర్యలను తీసుకోకుండా ప్రభుత్వానికి ఎవరైనా అడ్డ పడుతున్నారా?అడ్డుపడే అవకాశం లేదు కాదా. వాస్తవ స్థితి ఇది కాగా....అలాంటి చర్యలు ఏమీ తీసుకోకుండా తప్పుడు లెక్కలు చెప్పడం, ఇతర అంశాలతో దాన్ని ముడి వేయడం పసిపిల్లలు, అటు ఇటు కాని టీనేజి వయసు పిల్లలఅపరిపక్వ మానసిక స్థితి లాంటిదే అవుతుంది. అది కాని పక్షంలో ఈ తీరు పచ్చి అవకాశ వాద, రాజకీయ ధోరణి అయినా కావాలి. ఐక్య రాజ్య సమితి లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోహింగ్యాల సంఖ్య 2.8 మిలియన్లు. మయాన్మార్ కు చెందిన వీళ్లు విధిలేక అనేక దేశాలకు వలస వెళ్లారు. వాటిల్లో ఇండియా ఒకటి. ఇండియా లోని ఢిల్లీ, హైదరాబాద్, జమ్ము లాంటి ప్రాంతాలకు వలస వచ్చారు. వీళు సక్రమ వలసదారులా? అక్రమ వలస దారులా? అనేది ఇక్కడి చట్టం ప్రకారం నిర్ధారించి, చర్యలు తీసుకునే సంపూర్ణ అధికారం భారత ప్రభుత్వానికి ఉన్నది. దానిని ఎవరూ అడ్డుకోలేరు.



-గందె గోవర్ధన్,
ప్రత్యేక ప్రతినిధి, విశ్వంభర దినపత్రిక
ఫోన్ : 9347056621

# 30 రోజులు జైలులో ఉంటే ఎంతటి పదవైనా పోయినట్లే..

30 రోజులు లోపల.. వేయగలిగితే ఇక అంతే సంగతులు. ఇక ఆయన ఉద్యోగం ఊడినట్లే.అది ప్రధాని ఉద్యోగమైనా ముఖ్యమంత్రి ఉద్యోగమైనా, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఉద్యోగమైనా ఆ ఉద్యోగం నుంచి ఆయనకు ఉద్వాసన తప్పదు. ఐదేళ్లు శిక్ష పడగలిగిన తీవ్రమైన నేరారోపణతో ఏ ప్రజాప్రతినిధి అయినా 30 రోజులు జైలులో ఉంటే ఆయన పదవి పోయినట్లే.ఆ 30 రోజుల్లో సదరు నేరారోపిత ప్రజాప్రతినిధి తన పదవికి రాజీనామా చేయని పక్షంలో 31 వ రోజున ఆ పదవి దానంతట అదే రద్దయి పోతుంది. ఆ రోజు నుంచి ఆయన మాజీ ప్రజాప్రతిధి అయిపోతారన్నమాట. ఇదీ బుధవారం (20-08-2024)నాడు లోక్సభలో ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లు. ఈ బిల్లు చట్టంగా మారితే ఈ పరిణామాలు ఉంటాయన్నట్లు. లక్షల మంది ఎన్నుకున్న ఎంపీ,ఎమ్మెల్యేల లాంటి ప్రజాప్రతినిధుల భవిష్యత్తు ఒక సాధారణ నేర విచారణ అధికారి గుప్పిట్లో చిక్కుకుంటుందన్నమాట. దేశంలో నేర విచారణ (ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ) వ్యవస్థ (సీబీఐ, ఈడీ, ఐటీ, ఎన్ఐఎ, ఐబీ, రా) లు ఎలా పని చేస్తున్నాయో అర్థం చేసుకుంటే ప్రజా ప్రాతినిధ్య చట్టం దారుణంగా అపహాస్యం పాలై పోవడం ఖాయం. ఈ నేర విచారణ సంస్థల నిష్పాక్షికత నేతి బీరలో నేయి చందమే అన్న సంగతి విచారణలు జరుగుతున్న తీరును చూస్తున్న వారందరికీ అర్థమైపోతుంది. అధికారంలో ఉన్నవారికి నచ్చని ప్రతినిధులు పలువురు ఉంటారు. ప్రతిపక్షంలో ఉన్న అలాంటి ప్రతినిధులు ప్రభుత్వాన్ని నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటారు.ఆ ప్రశ్నలను అర్థం చేసుకొని వాటికి జవాబు చెప్పే ఉదార స్వభావం కలిగిన నాయకులు ఇప్పుడు భూతద్దం పెట్టి దేశమంతా వెదికినా దాని వల్ల సర్కారులో ఉన్న వారికి తమ



ఎజెండాను అమలు చేయడంలో ఇలాంటి నాయకులు ప్రతిబంధకంగా మారిపోతారు.అది సర్కారులో ఉన్న పెద్దలకు ఆగ్రహం తెప్పించడం సహజం. అలా ఆ ఆగ్రహం కక్షగా మారిపోయి సదరు ప్రజాప్రతినిధిపై సర్కారీ పెద్దలు ఒక తీవ్రమైన నేరం ఆరోపించగలిగితే చాలును. సర్కారుకు నచ్చని ఆ ప్రజాప్రతినిధిపై ఐదేళ్ల శిక్ష పడగల నేరం ఆరోపించి, బనాయించి ఓ 30 రోజుల పాటు కస్టడీలోనో, రిమాండ్ లోనో ఖైదీగా ఉంచగలిగితే చాలును. సదరు పదవి రద్దయి పోతుంది. అంటే జనం ఎన్నుకున్న ఒక ప్రజాప్రతినిధి మాజీ అయి పోతాడన్న మాట. అంటే.. అలాంటి చట్టం తీసుకు వస్తున్నఈ వ్యవస్థకు డెమాక్రసీ అని పిలిపించుకునే అర్హత ఏ మేరకు ఉంటుంది?

గందె గోవర్ధన్


# రసవత్తరంగా ఉపరాష్ట్రపతి ఎన్నిక



భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో ఎన్డీయే వర్సెస్ ఇండియా కూటమి పోటాపోటీకి దిగాయి. ఎన్డీయే తరపున అభ్యర్థి రాధాకృష్ణన్ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ విపక్షాలకు విజ్ఞప్తి చేసిన గంటల వ్యవధిలోనే ఇండియా కూటమి తన అభ్యర్థిని ప్రకటించింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ఎన్డీయే కూటమి తమిళనాడుకు చెందిన వ్యక్తిని బరిలోకి దింపడంతో ఇండియా కూటమి సైతం తమిళనాడుకు చెందిన వ్యక్తినే అభ్యర్థిగా ప్రకటిస్తుందని అంతా భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని ఆకుల మైలారం కు చెందిన సుదర్శన్ రెడ్డి పేరును ఇండియా కూటమి ఫైనల్ చేసింది. దీంతో ఉప రాష్ట్రపతి ఎన్నికల పాలిటిక్స్ ఇప్పుడు సౌత్ ఇండియాలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంట్రెస్టింగ్ గా మారబోతున్నాయి.ఎన్డీయే అభ్యర్థి తమిళనాడుకు చెందిన వారు కాగా ఇండియా కూటమి అభ్యర్థిగా తెలుగు వ్యక్తిని బరిలో నిలవనున్న నేపథ్యంలో ఈ వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్ తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉంది. ఉప రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో బీజేపీ తమిళ్ కార్డు ప్లే చేస్తే ప్రతిపక్షం తెలుగు కార్డు ప్రయోగించింది. గతంలో సుప్రీంకోర్టు న్యాయవాదిగా పని చేసిన సుదర్శన్ రెడ్డికి సివిల్ లిబర్టీస్ కోసం బలమైన స్వరం వినిపించిన పేరుంది. తమ కూటమి అభ్యర్థిని ప్రకటిస్తూ మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నిక ఒక సైద్ధాంతిక యుద్ధం అని ప్రకటించారు. అయితే తెలుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తి బరిలో నిలిచినందునా కేసీఆర్, చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి, ఓవైసీ ఎలాంటి డెసిషన్ తీసుకుంటారు అనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. సంఖ్యా బలాలను పరిశీలిస్తూ ఎన్డీఏ అభ్యర్థి గెలుపు దాదాపు ఖాయమే అయినా స్వరాష్ట్రం అభ్యర్థికి వ్యతిరేకంగా నిలబడతారా లేదా విభేదిస్తారా అనేది చూడాలి. తమ అభ్యర్థిని ప్రకటించిన సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నిక సైద్ధాంతిక యుద్ధం అని ప్రకటించారు. ఎన్డీయే అభ్యర్థి తమిళనాడుకు చెందిన వ్యక్తే అయినా డీఎంకే వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు ఎలాంటి నిర్ణయంతో ముందుకు రాబోతున్నాయో చూడాలి.

# భారతీయుల పిల్లలకు 'గ్రీన్ కార్డ్' బెంగ

న్యూఢిల్లీ: అమెరికా ఇమిగ్రేషన్ నిబంధనలు మారనున్న కారణంగా వేలాది మంది పిల్లలు ముఖ్యంగా భారత్‌కు చెందినవారు స్వదేశాలకు తరలిపోవలసిన ముప్పును ఎదుర్కోనున్నారు. తమ తల్లిదండ్రుల గ్రీన్‌కార్డు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, హెచ్-1బీ వీసాదారుల పిల్లలు 21 సంవత్సరాలు దాటిన మరుక్షణం తమకు ఇప్పటివరకు ఉన్న రక్షిత ఇమిగ్రేషన్ హెూదాను కోల్పోయే అవకాశం ఉంది. చైల్డ్ స్టేటస్ ప్రొటెక్షన్ యాక్ట్(సీఎస్‌పీఏ) కింద పిల్లల వయసును లెక్కించే నిబంధనలకు సంబంధించి అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) తాజా సమాచారాన్ని ప్రకటించింది. గ్రీన్ కార్డులు కోరుతూ 2025 ఆగస్టు 15 తర్వాత దాఖలయ్యే దరఖాస్తులకు కొత్త నిబంధనలు వర్తించనున్నాయి. తాజా నిబంధనల కింద సీఎస్‌పీఏ వయసును లెక్కించడానికి వీసా లభ్యత నిర్ధారణ కోసం వీసా బులెటిన్‌లోని ఫైనల్ యాక్షన్ డేట్స్ చార్ట్‌ని యూఎస్‌సీఐఎస్, విదేశాంగ శాఖ కలసి ఉపయోగించుకుంటాయి. గ్రీన్‌కార్డుల కోసం, ఇమిగ్రంట్ వీసా కోసం సమర్పించే దరఖాస్తుల కోసం సీఎస్‌పీఏ వయసును లెక్కించడం జరుగుతుంది. 2023 ఫిబ్రవరిలో బైడెన్ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానం ప్రకారం గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే




అర్హతను సాధించుకున్న హెచ్-1బీ వీసాదారులకు చెందిన కొందరు పిల్లలకు తమ తల్లిదండ్రులతో పాటే అమెరికాలో నివసించే రక్షణ లభిస్తుంది. గ్రీన్‌కార్డు కోసం తల్లిదండ్రులు వెయిటింగ్‌లో ఉండగా పిల్లల వయసు 21 దాటినప్పటికీ తాము అమెరికాలో నివసించే అర్హతను వారు కోల్పోరు. 21 ఏళ్ల లోపు అవివాహిత వ్యక్తులను పిల్లలుగా ఇమిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ నిర్వచిస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం గ్రీన్‌కార్డు కోసం వేచిచూస్తున్న హెచ్-1బీ వీసాదారుల పిల్లలు 21 ఏళ్లు దాటిన తర్వాత అమెరికాలో నివసించే చట్టపర అర్హత కోల్పోతారు.

# అడవి తల్లిబాటకు శ్రీకారం

విశాఖపట్టణం, : ఆ ప్రాంతాల ప్రజలు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న సౌకర్యం చివరికి వారి గడపకు రానున్న సమయం ఆసన్నమైంది. కొండలు, అడవులు, లోయల మధ్య ఉంటూ రోడ్డు అనే మాట విని కూడా చూడని గిరిజన ఆవాసాల జీవితం ఇక పూర్తిగా మారబోతోంది. ఒక నిర్ణయం, ఒక ప్రణాళిక ఇప్పుడు వారిని అభివృద్ధి దిశగా నడిపించబోతుంది. ఈ ప్రణాళిక పూర్తయ్యే సరికి, ఆ ప్రాంతాల ప్రజలకు ఇది నిజమైన పండుగవలె మారనుంది. ఇంతకు ఆ నిర్ణయం తీసుకున్నది ఎవరో కాదు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్. 'అడవి తల్లి బాట' రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో రహదారి పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో 'అడవి తల్లి బాట' పేరుతో చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు రహదారి సౌకర్యం అందనుంది. రూ.1005 కోట్లతో భారీ ప్రాజెక్ట్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పీఎం జన్ మన్ పథకం, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉప ప్రణాళిక నిధులు కలిపి మొత్తం రూ. 1005 కోట్లతో చేపట్టబడింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు రహదారి సౌకర్యం లేని ఆవాసాలను కూడా అనుసంధానించేలా రెండు దశల్లో ఈ పనులు కొనసాగుతున్నా యి. సవాళ్లు, అవరోధాలు.. కానీ అడుగులు ఆగవు అధికారులు సమావేశంలో పనుల ప్రస్తుత స్థితి వివరించారు. కొండలపై ఉన్న ఆవాసాలను కలిపే రోడ్లు వేసేందుకు బండరాళ్లను బద్ధలుకొడుతూ ముందుకు సాగడం వల్ల ఎక్కువ సమయం పట్టుతోందని, అలాగే నిటారుగా ఉన్న ప్రాంతాలు కావడంతో సాంకేతిక జాగ్రత్తలు తప్పనిసరని చెప్పారు. ప్రస్తుతం వర్షాల ప్రభావంతో పనుల వేగం కొంత తగ్గిందని, అయితే ప్రయత్నాలు ఆగలేదని తెలిపారు. అటవీ అనుమతుల సమస్య ? పరిష్కారం దిశగా మొత్తం 128 రహదారి మార్గాలు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉండటంతో అటవీ అనుమతులు అవసరమయ్యాయి. వీటిలో 98 మార్గాలకు ఇప్పటికే అనుమతులు వచ్చాయని అధికారులు చెప్పారు. ఇప్పటివరకు 186 పనులు ప్రారంభమయ్యాయని, మరో 20 పనులు టెండర్ దశలో ఉన్నాయని, టెక్నికల్ ఎవాల్యుయేషన్ ప్రక్రియ జరుగుతోందని వివరించారు. పవన్ కళ్యాణ్ ఏమన్నారంటే? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డోలీరహిత గిరిజన ఆవాసాల లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం జన్ మన్ పథకం ద్వారా రూ.555.6 కోట్లు కేటాయించి సహకరించారని పవన్ అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను కూడా వినియోగిస్తున్నాం. ఇన్ని వనరులు ఉన్నందున 'అడవి తల్లి బాట' పనుల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి. నిరంతర పర్యవేక్షణతోనే పనులు వేగంగా పూర్తవుతాయి. సవాళ్లు ఎదురైనా ప్రణాళికాబద్ధంగా అధిగమించాలి. అవసరమైతే అటవీ శాఖతో సమీక్ష జరిపి అనుమతులను త్వరగా పొందాలని పేర్కొన్నారు. స్థానికుల భాగస్వామ్యం అవసరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఈ పనుల ప్రాధాన్యతను స్థానికులకు తెలియజేయాలని, తద్వారా వారు కూడా సహకరించేందుకు ముందుకు వస్తారని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రహదారి సౌకర్యం లేని ఆవాసాలు తొలిసారి రోడ్డు పొందుతున్నాయి. ఇది కేవలం రోడ్డు కాదు, అభివృద్ధి దారిలో ఒక మలుపు. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి వారిలో నమ్మకం, ఉత్సాహం కలిగించాలని ఆయన స్పష్టం చేశారు. డోలీరహిత ఆవాసాల లక్ష్యం ఈ ప్రాజెక్ట్ పూర్తయితే గిరిజన ప్రాంతాల వాణిజ్యం, విద్య, వైద్య సౌకర్యాలు అన్ని వేగవంతం అవుతాయి. అటు పర్యాటకానికి, ఇటు స్థానికుల ఆర్థికాభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయి. రవాణా సౌకర్యం లేని కారణంగా ఇప్పటి వరకు పక్కనున్న పట్టణాలకు చేరుకోవడమే కష్టంగా ఉన్న పరిస్థితి, రోడ్లు అందుబాటులోకి రాగానే పూర్తిగామారిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ, సాంకేతిక నాణ్యత, ప్రజల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాలని సంకల్పించింది. 'అడవి తల్లి బాట' విజయవంతమైతే, ఇది ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా మారే అవకాశం ఉంది.

## బెంచ్‌లో 'ఆ నలుగురు'..
# భారత తుది జట్టు ఇదేనా?

2025: ఆసియా కప్ 2025 యూఏఈలో సెప్టెంబర్ 9న ఆరంభం కానుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీ కోసం 15 మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. దాంతో ఆసియా కప్‌లో బరిలోకి దిగే జట్టుపై సస్పెన్స్ వీడింది. భారత జట్టుపై సస్పెన్స్ వీడినా.. ప్లేయింగ్ 11లో ఎవరుంటారనే ఉత్కంఠ మాత్రం కొనసాగుతోంది. బౌలింగ్ విషయంలో క్లారిటీ ఉన్నా.. బ్యాటింగ్ లైనప్ ఎలా ఉంటుందనేది మాత్రం ఆసక్తికరంగా మారింది. 15 మందిలో 11 మందికి అవకాశం వస్తుంది. మిగతా నలుగురు బెంచ్‌లో ఉండాల్సిందే. తుది జట్టులో ఉండే అవకాశాలు ఎవరికి మెండుగా ఉన్నాయో ఓసారి చూద్దాం. ఓపెనింగ్ కాంబినేషన్‌పై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ హింట్ ఇచ్చాడు. సంజూ శాంసన్ రెగ్యులర్ ఓపెనర్ కాదని.. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ లేకపోవడంతోనే అవకాశం దక్కిందని చెప్పాడు. దాంతో అభిషేక్ శర్మతో కలిసి గిల్ ఓపెనర్‌గా దిగడం ఖాయం అయింది. ఫస్ట్ డౌన్‌లో తెలుగు ఆటగాడు తిలక్ వర్మ రెండు సెంచరీలు చేశాడు కాబట్టి ఆ ప్లేస్ ఫిక్స్. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఐదో స్థానంలో బరిలోకి దిగుతారు. వికెట్ కీపర్‌గా జితేష్ శర్మ కంటే సంజూ శాంసన్ ఆడే అవకాశాలే ఎక్కువ. సంజూ 6 లేదా 5వ స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. సంజూ 5లో ఆడితే.. హార్దిక్ 6లో వస్తాడు. రింకూ సింగ్‌కు తుది జట్టులో చోటు కష్టమే. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్ ఆడడం పక్కా. అక్షర్ ఇటీవలి రోజుల్లో బాగా ఆడుతున్న




విషయం తెలిసిందే. శివమ్ దూబెకు నిరాశ తప్పదు. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగుతారు. దుబాయ్ పిచ్‌లు స్పిన్ అనుకూలంగా కాబట్టి ఈ ఇద్దరు ఆడే అవకాశం ఉంది. ఒకవేళ అభిషేక్ శర్మ, అక్షర్ రూపంలో ఇద్దరు స్పిన్నర్లు ఉన్నారు కాబట్టి.. కుల్దీప్, చక్రవర్తిలో ఒకరికే అవకాశం దక్కినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇదే జరిగితే ఫినిషర్‌గా రింకూ సింగ్ ఆడతాడు. ఇది జరిగే అవకాశాలు చాలా తక్కువ. ఇక పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ జట్టులో ఉండడం ఖాయం. మూడో పేసర్ హార్దిక్ పాండ్యా ఉండనే ఉన్నాడు. హర్షిత్ రాణా బెంచ్‌లో ఉంటాడు.

## భారత్, పాక్ మ్యాచ్‌పై గవాస్కర్ కీలక వ్యాఖ్యలు..
## వాళ్ల చేతుల్లో ఏం లేదంటూ కామెంట్స్

ఆసియా కప్‌లో భాగంగా సెప్టెంబర్ 14న భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలన్న డిమాండ్ వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారత్, పాక్ పోరు జరగడంపై అనుమానాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే భారత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత ప్లేయర్లను లక్ష్యంగా చేసుకుని విమర్శించొద్దని అభిమానులను కోరాడు. ఆటగాళ్ల చేతుల్లో ఏం లేదని, భారత ప్రభుత్వ ఆదేశాలనే వాళ్లు పాటిస్తారని చెప్పాడు. 'వాళ్లు ఆసియా కప్‌కు ఎంపికయ్యారు. మీరు ఆడాలని ప్రభుత్వం చెపితే ఆడతారు. వద్దంటే ఆడరు. ఈ విషయంలో ప్లేయర్లు నిస్సహాయులు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆటగాళ్లను విమర్శించడం సరికాదు. ప్లేయర్లు బీసీసీఐతో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కలిగి ఉంటారు. బీసీసీఐ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంటుంది. బీసీసీఐ ఏం చేయాలే ప్రభుత్వమే చెప్పాలి.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు. కాగా, సెప్టెంబర్ 10 నుంచి ఆసియా కప్ మొదలుకానుంది. సూర్యకుమార్ నాయకత్వంలో బీసీసీఐ భారత జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే.




## పాక్ తో భారత జట్టు మ్యాచ్
# ఆడొద్దంటున్న నెటిజన్స్..



ఆసియా కప్ లీగ్ దశలో భారత్, పాకిస్థాన్ జట్లు రెండుసార్లు తలపడబోతున్నాయి. సెప్టెంబర్ 14, 21వ తేదీల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆసియా కప్ హోస్ట్ హక్కులు టీమిండియావే అయినప్పటికీ, యూఏఈ వేదికగానే మ్యాచులు నిర్వహించనున్నట్లు బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇదే ఇప్పుడు అభిమానుల కోపానికి కారణమైంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ ఆడకూడదని పలువురు మాజీ క్రికెటర్లు, ఫ్యాన్స్ వ్యాఖ్యానించారు. తాజాగా, వరల్డ్ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్ టోర్నీలోనూ భారత్ ఛాంపియన్స్-పాక్ ఛాంపియన్స్ మధ్య మ్యాచ్‌ను రద్దు చేసుకున్నారు. ఇలాంటి సమయంలో ఆసియా కప్‌లో భారత్- పాక్ మ్యాచ్‌లు నిర్వహించాలనుకోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇక, భారత్-పాక్ మ్యాచ్‌లను బహిష్కరించాలని సోషల్ మీడియాలో అభిమానులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. "బాయ్‌కాట్ ఆసియా కప్ అంటూ పోస్టులు పెడుతున్నారు. అయితే, కార్గిల్ విజయ్ దివస్ రోజునే ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటించడం దారుణం.. సెప్టెంబర్ 14న భారత్- పాక్ మ్యాచ్ జరగడం పరోక్షంగా పీసీబీకి నిధులను సమకూర్చడమే.. అదే డబ్బును మన మీదనే దాడి చేయడానికి ఉపయోగిస్తారంటూ కొందరు కామెంట్లు పెడుతున్నారు. కాబట్టి, "భారత ఆర్మీ పట్ల గౌరవం ఉంటే పాక్‌తో మ్యాచ్‌లను ఆడకూడదు.. కుదిరితే ఆసియా కప్‌ను బహిష్కరించండి అంటూ ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ సూచిస్తున్నారు. ఒకవైపు, ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే.. మరోవైపు, పాక్‌తో మ్యాచ్‌లు ఆడేందుకు బీసీసీఐ రెడీ కావడం.. అవమానకరమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, పాకిస్తాన్ తో అన్ని రకాల సంబంధాలను తెంచుకోవాలని భారత ప్రభుత్వం చూస్తుంటే.. బీసీసీఐ మాత్రం మ్యాచ్ లు ఆడటం అభిమానుల కోపానికి గురైతుంది. దాయాది దేశంతో క్రికెట్ ఆడేందుకు బీసీసీఐకి మనసెలా వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. ఉగ్రవాదం, ఆటలు కలిసి సాగలేవు అని పేర్కొంటున్నారు. దేశం కంటే క్రికెట్ ముఖ్యమా అని అడుగుతున్నారు. దేశ ప్రజల ప్రాణాల కన్నా క్రికెట్ ఇంపార్టెంట్ హా అని క్వశ్చన్ చేస్తున్నారు. ప్రజల మనోభావాల కన్నా కాసుల కిక్కే బీసీసీఐకి తృప్తినిస్తుందా.. డబ్బుల కోసం బీసీసీఐ ఎంతకైనా దిగజారుతుందా అని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు.

## అనంత్‌జీత్ పసిడి గురి..
# ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్



షిమ్కెంట్(కజకిస్థాన్) : ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ల పతక జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. పోటీలకు మూడో రోజైన బుధవారం జరిగిన పురుషుల స్కీట్ ఫైనల్లో భారత యువ షూటర్ అనంత్‌జీత్‌సింగ్ నరుక పసిడి పతకంతో మెరిశాడు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన తుదిపోరులో అనంత్‌జీత్ 57 పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా, మన్సూర్ అల్రీది(కువైట్, 56), అలీ అహ్మద్ అల్ ఇషాక్(ఖతార్, 43) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఏషియన్ టోర్నీలో భారత్‌కు ఇదే తొలి స్వర్ణం. 10మీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్లో భారత యువ జోడీ సౌరభ్ చౌదరీ, సురుచి ఇందర్‌సింగ్ కాంస్య పతకం సొంతం చేసుకుంది. కాంస్య పతక పోరులో సౌరభ్, సురుచి ద్వయం 17-9తో కొరియాకు చెందిన లీయు హెంగ్, హెస్ సింగ్‌పై అద్భుత విజయం సాధించింది. ఇదే విభాగంలో చైనా 16-12తో దక్షిణకొరియాపై గెలిచి స్వర్ణం దక్కించుకుంది. అంతకుముందు జరిగిన అర్హత పోరులో సురుచి(292), సౌరభ్(286) ఐదో స్థానంతో ప్రధాన పోరులో నిలిచారు. ఈ సీజన్ షూటింగ్ ప్రపంచకప్ టోర్నీల్లో నాలుగు స్వర్ణాలు సాధించిన సురుచి ఇందర్‌సింగ్ మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. మరోవైపు జూనియర్ 10మీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ టీమ్‌ఈవెంట్‌లో భారత ద్వయం వంశిక చౌదరి, గవిన్ ఆంథోనీ 16-14తో కొరియా జంట కిమ్ యెజిన్, కిమ్ దుయిన్‌పై గెలిచి కాంస్యం ఖాతాలో వేసుకున్నారు.

## రాజీవ్ స్వగృహ టవర్లు సేల్



రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు చెందిన టౌన్‌షిప్‌లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి రూ. 70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్‌షిప్‌లో రెండు టవర్లను, గాజుల రామారంలో ఒక టవర్‌ను బుధవారం లాటరీ ద్వారా అమ్మేశారు. కాగా, చదరపు అడుగుకు పోచారంలో రూ. 1,650, గాజుల రామారంలో రూ. 1,995గా ధరల్ని నిర్ణయించారు. ఇందులో భాగంగా పోచారంలో 72 ఫ్లాట్లతో ఉన్న ఓ టవర్‌ను ఎన్‌టీపీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు రూ. 13.78 కోట్లకు, 122 ఫ్లాట్లున్న మరో టవర్‌ను గాయత్రీ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ ట్రస్టుకు రూ. 30 కోట్లకు అమ్మేశారు. అలాగే గాజుల రామారంలోని 112 ఫ్లాట్లున్న టవర్‌ను ఎఫ్‌సీఐ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు రూ. 26.33 కోట్లకు విక్రయించారు.

## ఎకరా రూ.70 కోట్లు... రూ.547 కోట్లకు 7.8 ఎకరాల్ని కొన్న గోద్రెజ్

హైదరాబాద్, : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై గోద్రెజ్ కన్నేసింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ)కు చెందిన 7.8 ఎకరాల భూమిని ఈ-వేలం ద్వారా విక్రయించగా, రూ. 547 కోట్లకు సదరు సంస్థ కొన్నది మరి. ఎకరం రూ. 70 కోట్లు పలకడం విశేషం. హౌజింగ్ బోర్డు బుధవారం చేపట్టిన వేలంలో గోద్రెజ్ ప్రాపర్టీస్‌తోపాటు అరబిందో రియల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, అశోక బిల్డర్ వంటి ప్రముఖ నిర్మాణ రంగ సంస్థలు పోటీపడ్డాయి. ఈ క్రమంలోనే ఒక్కో ఎకరం రూ. 70 కోట్లకు గోద్రెజ్ సంస్థ కొనుగోలు చేసింది. హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక సంస్థలకు చెందిన బహుళ అంతస్థుల భవనాలున్నాయి. ఈ లావాదేవీతో త్వరలో గోద్రెజ్ ఆధ్వర్యంలోనూ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇక్కడ రానున్నది. కాగా, ఈ భూముల వేలానికి హౌసింగ్ బోర్డు గత నెలలోనే నోటిఫికేషన్ ఇచ్చింది. ఎకరాకు రూ. 40 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. దీంతో గోద్రెజ్ అత్యధిక ధరతో బిడ్ దాఖలు చేసినట్టు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గౌతం తెలిపారు.




## బీమాకు జీఎస్టీ ఊరట.. వ్యక్తిగత లైఫ్,
# హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీదారులకు ప్రయోజనం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : త్వరలో వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మినహాయింపు దక్కనున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రాలు జై కొడుతున్నట్టు బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య, జీవిత బీమాలపై ఏర్పాటైన రాష్ట్ర మంత్రుల బృందం (జీవోఎం) కన్వీనర్ సామ్రాట్ చౌధరి తెలిపారు. తెలంగాణ, ఏపీ సహా 13 రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్న ఈ జీవోఎం బుధవారం ఇక్కడ సమావేశమైంది. ఈ సందర్భంగానే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. కాగా, ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ పడుతున్న విషయం తెలిసిందే. అయితే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెలలో జరుగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు. 'ఈ ప్రతిపాదనకు దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు మద్దతు పలికాయి. అయితే జీఎస్టీ మినహాయింపు ప్రయోజనం.. కంపెనీలకుగాక, కస్టమర్లకే అందాలని, అందుకోసం ఓ యంత్రాంగాన్ని తేవాలని కోరాయి' అని జీవోఎంలో సభ్యత్వం ఉన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అయితే జీఎస్టీ కౌన్సిల్ ఈ అంశంపై ఓ నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. కాగా, వ్యక్తిగత బీమా పాలసీలకు జీఎస్టీ మినహాయింపుతో ఏటా దాదాపు రూ. 9,700 కోట్ల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 8,262.94 కోట్ల జీఎస్టీని వసూలు చేశాయి. అలాగే హెల్త్ రీఇన్సూరెన్స్ ప్రీమియంలపై రూ. 1,484.36 కోట్లు వసూలు చేశాయి. ఇక జీఎస్టీ మండలికి జీవోఎం తమ నివేదికను ఈ ఏడాది అక్టోబర్ ఆఖరుకల్లా అందించాల్సి ఉన్నది. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనల్నీ ఈ నివేదికలో పొందుపర్చినట్టు సామ్రాట్ చౌధరి తెలిపారు. ఇదిలావుంటే పంద్రాగస్టు రోజున కేంద్రం ప్రకటించిన తర్వాతి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగానే ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై జీఎస్టీ ఎత్తివేత ప్రతిపాదన అని చెప్తున్నారు. ఇప్పటికే జీఎస్టీ స్లాబులను 4 నుంచి 2కు తగ్గించాలని కేంద్రం ప్రతిపాదించిన సంగతి విదితమే. ప్రస్తుతమున్న 5, 12, 18, 28 శాతం స్లాబుల్లో 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులను 5 శాతం స్లాబులోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులను 18 శాతం స్లాబులోకి మార్చి ఆయా (12, 28) స్లాబులను తొలగించాలని చూస్తున్నారు. మిగిలేవి 5 శాతం, 18 శాతం స్లాబులే. మెరిట్, స్టాండర్డ్ ఆధారంగా వస్తూత్పత్తులను వర్గీకరించబోతున్నారు. పొగాకు ఉత్పత్తులు, లగ్జరీ కార్లు, బైకులు తదితరాలపై 40 శాతం జీఎస్టీ ఉంటుంది. వీటన్నిటిపై చర్చించేందుకే తాజా జీవోఎం భేటీ జరిగింది. జీఎస్టీ విధానంలో తమ ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న సంస్కరణల్ని జీవోఎంకు ఆర్థిక మంత్రి నిర్మల తాజా సమావేశంలో వివరించారు. ఈ అంశంపై రాష్ట్రాలను ఒక్క తాటిపైకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది. ఇదిలావుంటే నష్టపరిహార సెస్సుపైనా జీవోఎం ప్రధానంగా దృష్టి పెట్టింది. కేంద్ర, రాష్ట్రాల పన్నులను కలిపి 2017 జూలై 1న దేశవ్యాప్తంగా జీఎస్టీని అమల్లోకి తెచ్చినది తెలిసిందే. అయితే జీఎస్టీతో రాష్ట్రాలకు వాటిల్లుతున్న రెవిన్యూ నష్టాల భర్తీకి నష్టపరిహార సెస్సును విధించారు. తొలుత ఐదేండ్లనుకున్నా కరోనాతో మారిన పరిస్థితుల దృష్ట్యా




వచ్చే మార్చి 31దాకా పొడిగించారు. కరోనాతో జీఎస్టీ ఆదాయం పడిపోయిందని, అయినప్పటికీ రాష్ట్రాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉన్నందున.. అప్పులు చేసి కడుతున్నామని, వాటిని తీర్చేందుకే నష్టపరిహార సెస్సు అమలును పెంచామని మోదీ సర్కారు చెప్తున్నది. ఈ నేపథ్యంలో గడువు దాటిన తర్వాత సెస్సు సంగతి ఏంటన్నదానిపై ఈ మేరకు ఏర్పాటైన జీవోఎం చర్చిస్తున్నట్టు సమాచారం. అయితే మరో రెండేండ్లు పొడిగించవచ్చన్న అంచనాలున్నాయి. కానీ రికార్డు స్థాయిలో నెలవారీ జీఎస్టీ వసూళ్లు నమోదవుతున్న దృష్ట్యా ఈ ఊహాగానాలకు ప్రాధాన్యత ఏర్పడుతున్నదిప్పుడు.


## 3 సంవత్సరాల ఎఫ్డీ పై
# అత్యధిక రాబడిని ఇస్తున్న పెద్ద బ్యాంకులు




ప్రస్తుత రోజుల్లో ఆర్థిక క్రమశిక్షణ పెరుగుతోంది. ఆచితూచి ఖర్చు చేస్తూ పొదుపుకు ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. సేవ్ చేసిన డబ్బును పెట్టుబడి పెట్టేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అయితే ఇన్వెస్ట్ చేసేందుకు అనేక మార్గాలున్నాయి. స్టాక్ మార్కెట్స్, ఈటీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్ చాలా ఆప్షన్స్ ఉన్నాయి. కానీ ప్రజలు ఇప్పటికీ బ్యాంక్ ఎఫ్డీ ని ఎక్కువగా విశ్వసిస్తారు. బ్యాంక్ ఎఫ్డీ లో గ్యారంటీ రాబడి లభిస్తుంది. 3 సంవత్సరాల ఎఫ్డీ పై అత్యధిక రాబడిని ఇస్తున్న పెద్ద బ్యాంకులు ఏవో ఇప్పుడు చూద్దాం. పైసా బజార్ వెబ్‌సైట్ ఆధారంగా ఈ జాబితాలో ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులు ఉన్నాయి. ఈ జాబితా ప్రకారం, పెద్ద ప్రభుత్వ బ్యాంకులలో, యాక్సిస్ బ్యాంక్ 3 సంవత్సరాల FD పై అత్యధిక రాబడిని ఇస్తోంది. యాక్సిస్ బ్యాంక్ 3 సంవత్సరాలపై 6.50 శాతం రాబడిని అందిస్తోంది. ప్రైవేట్ బ్యాంకులలో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్యధిక రాబడిని ఇస్తోంది. ఇది 3 సంవత్సరాల FD పై 6.50% రాబడిని అందిస్తోంది. దీనితో పాటు, వంటి ప్రముఖ బ్యాంకులు 3 సంవత్సరాల FD పై 6.60%, HDFC 6.45% అందిస్తున్నాయి. అదేవిధంగా, పెద్ద ప్రభుత్వ బ్యాంకులు 6.30%, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 6.40% అందిస్తున్నాయి.


## ఆన్‌లైన్ గేమింగ్‌తో భారీ నష్టం..

న్యూఢిల్లీ, ఆగస్టు 20 : ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్‌తో ప్రజలు భారీగా నష్టపోతున్నారు. ప్రతీయేటా 45 కోట్ల మంది భారతీయులు సుమారు రూ. 20 వేల కోట్ల మేర నష్టపోవచ్చునని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆన్‌లైన్ రియల్ మనీ గేమింగ్ సమాజానికి ఒక పెద్ద సమస్యగా తయారైందని ప్రభుత్వం గుర్తించిందని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు తెలిపాయి. ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించాలనే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక బిల్లును లోక్‌సభలో నరేంద్ర మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత సమాజంలో ఆన్‌లైన్ గేమింగ్ మనీ ఒక పెద్ద సమస్యగా తయారైందని, ప్రతీ పార్లమెంట్ సభ్యుడు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, పరిశ్రమ విభాగం నుంచి వచ్చే ఆదాయంలో మూడింట ఒకవంతు సంక్షేమానికి కేటాయిస్తున్నదన్నారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించి ఆన్‌లైన్ మనీ గేమింగ్ సేవలు ఎవరైనా అందిస్తే వారికి మూడేండ్ల వరకు జైలు శిక్ష లేదా కోటి రూపాయల వరకు జరిమానా, లేదా రెండూ విధించవచ్చునని బిల్లు ప్రతిపాదించింది.



# సినిమా..

## మెమోరబుల్‌గా రాంచరణ్, జాన్వీకపూర్ సాంగ్..




తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పెద్ది. రాంచరణ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. బుచ్చిబాబు సినిమా అంటే హీరోయిన్ పాత్రలు బలమైన భావోద్వేగాలు, ఎఫెక్టివ్‌గా ఉంటాయని తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీకపూర్ రాంచరణ్ ప్రియురాలిగా కనిపించనుంది. ఇప్పటివరకు ఒకే ఒక పాట షూట్ చేయగా.. త్వరలోనే రాంచరణ్, జాన్వీకపూర్‌పై వచ్చే మాంటేజ్ సాంగ్‌ను చిత్రీకరించనున్నారట మేకర్స్. ఈ పాట సినిమా కథను ముందుకు తీసుకెళ్లేలా సాగుతూ సరికొత్తగా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి రాంచరణ్, జాన్వీకపూర్ అంద మైన రిలేషన్‌షిప్‌ను బుచ్చిబాబు సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపిస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

## నాకు మందు తాగే అలవాటు ఉంది



తెలుగులో వరుస విజయాలతో 'గోల్డెన్ బ్యూటీ'గా పేరు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల తాను చేసిన కొన్ని వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తనకు మద్యం సేవించే అలవాటు ఉందని ఆమె బహిరంగంగా చెప్పడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే, తాను రోజూ మద్యం తీసుకోనని, కేవలం తీవ్రమైన ఒత్తిడి లేదా ఆందోళనగా అనిపించిన సందర్భాల్లో మాత్రమే కొద్దిగా తీసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. మానసిక ప్రశాంతత కోసం అప్పుడప్పుడు ఇలా చేస్తానని సంయుక్త వివరించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. పవన్ కల్యాణ్ 'భీమ్లా నాయక్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన సంయుక్త, ఆ తర్వాత 'సార్', 'విరూపాక్ష'తో పాటు పలు చిత్రాలతో విజయాలు అందుకున్నారు. బాలకృష్ణతో కలిసి నటించిన 'అఖండ 2' సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. 'స్వయంభు', 'నారి నారి నడుమ మురారి', పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి చిత్రాల్లో ఆమె నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి.

## కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు



బీర్బల్ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన రుక్మిణి వసంత్, సప్త సాగరాలు దాటి సైడ్ ఎ, సైడ్ బి సినిమాలతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నటిస్తూ భారీ డిమాండ్ ఉన్న టాలెంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా రుక్మిణి ఎదిగారు. విజయ్ సేతుపతి సరసన ఏస్ సినిమాలో నటించి కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి రీసెంట్ గానే కాంతార చాప్టర్1 షూటింగ్ లో జాయిన్ అయ్యారు. కాంతార1 తో పాటూ శివ కార్తికేయన్ తో కలిసి రుక్మిణి ఓ సినిమా చేస్తున్నారు. అది కాకుండా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్ గా నటించనున్నారు. అయితే ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టులో రుక్మిణి చోటు దక్కించుకుందనే విషయం ఆమెను మరోసారి వార్తల్లో నిలిపింది. పలు భాషలకు చెందిన స్టార్లు అదే యష్ హీరోగా వస్తోన్న టాక్సిక్. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల తర్వాత యష్ చేస్తున్న సినిమానే టాక్సిక్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. టాక్సిక్ కోసం ఇప్పటికే పలు భాషల నుంచి స్టార్లను తీసుకోగా ఇప్పుడు కన్నడ ఇండస్ట్రీ నుంచి రుక్మిణి కూడా తోడైనట్టు తెలుస్తోంది. కియారా అద్వానీ, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా లాంటి భారీ తారాగణంతో పాటూ రుక్మిణి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. టాక్సిక్ లో రుక్మిణి నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ ఇంకా అధికారికంగా అనౌన్స్ చేయకపోయినప్పటికీ ఇప్పటికే ఈసినిమా కోసం రుక్మిణి పలు షెడ్యూళ్ల షూటింగ్ ను కూడా పూర్తి చేశారని శాండిల్‌వుడ్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి.

## పరేడ్‌లో జంటగా కనిపించిన విజయ్ దేవరకొండ- రష్మిక..





అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్ గ్రాండ్‌గా జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జాతీయ ఉత్సవాలుగా జరుపుకునే క్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ప్రతి సంవత్సరం ఈ పరేడ్‌ను నిర్వహిస్తూ వస్తుంది. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత కాన్సులేట్ ఆధ్వర్యంలో అమెరికాలో అతిపెద్ద భారతీయ పరేడ్ అయిన "ఇండియా డే పరేడ్" అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వేలాదిమంది భారతీయ అమెరికన్లు, విదేశీ స్నేహితులు హాజరయ్యారు. ప్రముఖ సినీతారలు రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి 2025 సంవత్సరానికి గాను "గ్రాండ్ మార్షల్స్"గా హాజరై పరేడ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిద్దరూ భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతినిధిగా చాటి చెప్పారు. వేదికపై కాంగ్రెస్ సభ్యుడు శ్రీ థానేదార్, న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్, పార్లమెంటు సభ్యుడు సత్నామ్ సింగ్ సంధు తదితర ప్రముఖులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయుల ఐక్యత, శ్రమ, సంస్కృతి విశిష్టతను వారు కొనియాడారు. "భారత్ వెలుపల అతిపెద్ద పరేడ్ వేడుకను న్యూయార్క్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం రూపంలో జరుపుకున్నాం. వేడుకల్లో పాల్గొన్న అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ పరేడ్‌ను ఇంత గొప్పగా నిర్వహించినందుకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు అని కాన్సులేట్ పేర్కొంది. దేశం దాటి ప్రపంచానికి భారత్ గొప్పతనాన్ని చాటి చెప్పే ఈ వేడుక, భారతీయు లు గర్వపడేలా చేసింది. ఇక ఈసారి న్యూయార్క్ లో జరిగిన ఇండియన్ పరేడ్ లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గెస్టులుగా హాజరు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఇద్దరూ కలిసి పరేడ్ లో పాల్గొనడంతో వారి ఇద్దరి ఫోటోలు, వీడియోలు వైరల్ గా మారాయి. ఇక ఇప్పుడు సమ్మె కారణంగా షూటింగ్స్ ఆగడంతో పరేడ్ తర్వాత రష్మిక- విజయ్ వెకేషన్ వెళతారనే చర్చ నడుస్తుంది.

## డబ్బింగ్ స్టేజీలో ఓజీ




మెగాస్టార్ చిరంజీవి తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన నటుడు పవన్ కళ్యాణ్? కెరియర్ స్టార్టింగ్ లో ఆయన మంచి సినిమాలను చేసి చాలా తక్కువ సమయంలోనే పవర్ స్టార్ గా చాలా గొప్ప ఇమేజ్ ని సంపాదించుకున్నాడు. చిరంజీవి తమ్ముడి గా వచ్చినప్పటికి తనకంటూ ఒక ఓన్ స్టైల్ ను ఏర్పాటు చేసుకొని తనకంటు ఒక సెపరేట్ ఫ్యాన్ బేస్ ను నిర్మించున్నాడు. ప్రస్తుతం చిరంజీవిని మించిన అభిమానులను సంపాదించుకోవడమే కాకుండా పాలిటిక్స్ లో కూడా తన సత్తా చాటుతున్నాడు. ఏపీ డిప్యూటీ సీఎం గా తన పదవి బాధ్యతలను కొనసాగిస్తున్న పవన్ కళ్యాణ్ సమయం దొరికిన ప్రతిసారి తన ప్రేక్షకులను అలరించడానికి కొన్ని సినిమాలైతే చేస్తున్నాడు. ఇక ఇప్పటికే ఈ సంవత్సరం హరిహర వీరమల్లు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన ఆ సినిమాతో ఏ మాత్రం తన సత్తాను చాటుకోలేకపోయాడు. ఇక మరోసారి సెప్టెంబర్ 25వ తేదీన ఓజి సినిమాతో యావత్ సినిమా ప్రేక్షకులందరిని అలరించడమే లక్ష్యంగా పెట్టుకొని బరిలోకి దిగుతున్నాడు? ఇక ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఇక ఇలాంటి సందర్భంలోనే పవన్ కళ్యాణ్ సైతం తన పాత్రకి డబ్బింగ్ చెబుతున్నట్టుగా తెలుస్తోంది. తన డబ్బింగ్ మొత్తాన్ని పూర్తిచేసి హరీష్ శంకర్ డైరెక్షన్ లో చేస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ ను కూడా కంప్లీట్ చేయాలని చూస్తున్నాడు. ఇక ప్రస్తుతం సినీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె తాత్కాలికంగా కొనసాగుతున్నప్పటికి ఆ సమ్మె విరమించిన తర్వాత ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ లో పాల్గొనడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. ఇక ఆలోపు ఓజీ సినిమా డబ్బింగ్ పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నాడు? ఇక ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ ఎలాంటి సినిమాలు చేసిన కూడా ఓజీ సినిమాతో తన అభిమానులు తన నుంచి ఎలాంటి సినిమానైతే ఎక్స్ పెక్ట్ స్తున్నారో అలాంటి ఒక అద్భుతమైన సినిమాని ప్రేక్షకులకు అందించడానికి ఆయన సిద్ధమయ్యారట. మరి ఈ సినిమాతో పాన్ ఇండియాలో భారీ గుర్తింపును సంపాదించుకోవడమే కాకుండా ఆయనకంటూ ఒక సపరేట్ క్రేజ్ ను కూడా తెచ్చుకుంటాడు అంటూ అతని అభిమానులు అలాగే ఓజీ సినిమా మేకర్స్ కూడా అదే అభిప్రా యాన్ని వ్యక్తం చేస్తున్నారు? చూడాలి మరి పవన్ కళ్యాణ్ కెరియర్ లోనే ది బెస్ట్ సినిమాగా ఈ మూవీ నిలుస్తుందా లేదా అనేది?




Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwambhara.daily@gmail.com